విశాలాంధ్ర కృష్ణా జిల్లా

దేశ్ కి బచావో! మోదీకి హటావో!! నినాదంతో బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారభేరీ కార్యక్రమాల్లో భాగంగా గన్నవరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఆదివారం ప్రచారభేరీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలగపూడి ఆజాద్, సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, సీపీఎం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం జరిగేనా?

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్రంలో దళితుల పరువుతీస్తున్న మున్సిపల్ శాఖ మంత్రిపై జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ మండిపడ్డారు. స్థానిక పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాల నుండి దళితులపై దాడులు హత్యలు అత్యాచారాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు నిద్రిస్తున్న దళిత మంత్రులు ఎమ్మెల్యేలు చంద్రబాబు నాయుడుపై రాళ్లు వేసి అర్ధనగ్నప్రదక్షిణ చేస్తున్న ఆదిమూలపు సురేష్‌కి జ్ఞానం ఉందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బత్తిన దాస్, జుజ్జువరపు భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

మోదీ సర్కార్ గద్దెదించే వరకు పోరాటం

విశాలాంధ్ర-మచిలీపట్నం : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ భవిష్యత్తుని అల్లకల్లోలంగా మారుస్తుందని సీపీఐ నియోజవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం దుయ్యబట్టారు. స్థానిక ఓగీసుపేటలో ఆదివారం వీధి వీధినా తిరుగుతూ ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని, మైనార్టీలపై పెద్దఎత్తున దాడులు చేస్తున్నారని, దళిత గిరిజన ప్రజలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని వారు విరుచుకుపడ్డారు. ప్రజల సంపద అయిన బ్యాంకులు, మనం కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, ఓడరేవులు ఆఖరికి మన అందరికీ అన్నం పెట్టే వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేటర్లకు ధారాదత్తం చేస్తున్నారని, ప్రజలందరూ చైతన్యమై అటువంటి మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ మోదీ నిరంకుశత్వ పాలన దేశంలో కనపడుతుందని బీజేపీ అధికారంతో పేద మధ్యతరగతి రైతాంగం, నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. సీపీఎం నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ మన ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని, విభజన హామీలు అమలు పరుస్తానని హామీ ఇచ్చి హామీని తుంగలో తొక్కారు. విశాఖపట్నం ఉక్కును ఆదానికి అప్పనంగా దోచి పెట్టాలని చూడడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. తొలుత అక్కడ ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ, సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఓడుగు రత్నకుమారి, నాయకులు తురక లక్ష్మణరావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, సిహెచ్ జై రావు, సిహెచ్ రాజేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో మొక్కజొన్న రైతుల బెంబేలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఒకవైపు ఎండ, మరొకవైపు మబ్బులతో కూడిన వాతావరణం కాస్త మేఘావృతమై ఆదివారం పిడుగులు, ఉరుములతో కూడిన వర్షపుజల్లులు పడటంతో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొవ్వ మండలంలో మాగాణి పొలాలలో ఆరుతడి పంటగా రైతులు మొక్కజొన్న సాగు చేశారు. అయితే రెండు మూడు రోజుల క్రితం వాటిని కోయించి ఎండబెట్టి మిషన్ ద్వారా వలిచారు. ఆదివారం ఉదయం ఎండ రావడంతో వాటిని ఆరబెట్టుకొన్నారు. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చి మబ్బులు పట్టి కురిసిన వర్షం కురిసింది. దీంతో మొక్కజొన్న తడవకుండా ఉండేందుకు రైతులు ఇబ్బంది పడ్డారు. ఖరీఫ్‌లో వరి, రబీలో మినుము, వేసవిలో మొక్కజొన్న చేతికందిన పంటకుప్రకృతి పగబట్టినట్లుగా ఆఖరి నిమిషంలో కురుస్తున్న వర్షాలు తో రైతులు నట్టేట మునిగి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు వేసవికాలంలో అకాల వర్షంతో ఇటుకరాయి పరిశ్రమ కూడా ఇదేవిధంగా మారింది.

అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం నరసం పాలెం లో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కాకి శ్రీనివాసరావు కుటుంబానికి మండలజై భీమ్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులను అందజేశారు. నర్సంపాలెంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించి సహకారం అందించిన వారిలో దగాని పవన్, దగాని రాజ కుమార్, గొర్రముచ్చు రాజేష్, కైలా రమేష్, తెనాలి కోటేశ్వరరావు, గూడపాటి నవీన్, కంచర్ల మురళి సాయి, దండాబత్తిన ప్రవీణ్ తదితరులున్నారు.

నాట్యాన్ని అభ్యసించి ఉన్నతులుగా ఎదగాలి

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి నాట్యానికి పునాదులే (ఫండమెంటల్స్ ఐన అడుగులు) ఆ కళాకారులను ఉన్నత శిఖరాలకు ఎదగడానికి దోహదపడతాయని కూచిపూడి నాట్యాచారిణి, కేంద్ర సంగీత నాటక అవార్డు గ్రహీత, కళారత్న మంజు భార్గవి హితవు పలికారు. నాట్యక్షేత్రమైన కూచిపూడిలో "సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్" పర్యవేక్షణలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో ఈనెల 27వ తేదీ వరకు నిర్వహించే "గురుకులం కూచిపూడి నాట్య వర్క్ షాప్"ను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 40 మంది నాట్య విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం వద్ద ఆరు దశాబ్దాల క్రితం అభ్యసించిన కూచిపూడి నాట్యాన్ని నేటికీ అదే బాణీలో నాట్యాన్ని ఏ విధమైన మార్పులు లేకుండా ప్రదర్శిస్తున్నానన్నారు. ఆనాడు చినసత్యం వద్ద ఉన్న శేషు మాస్టరు వద్ద నేర్చుకున్న అడుగులే శంకరాభరణం చిత్రంలో నాట్యం ప్రదర్శించటానికి మూలమన్నారు. ముందుగా కూచిపూడి నాట్యానికి మూలపురుషులైన విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ నిర్వాహకురాలు భావన పెదప్రోలు స్వాగతం పలికి ప్రసంగించి నిర్వహించిన సమావేశంలో కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం), పసుమర్తి హరినాధ శాస్త్రి (మృదంగం), బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు గ్రహీత వసంత కిరణ్(కేరళ) తదితరులు పాల్గొన్నారు. కళాపీఠం పర్యవేక్షకులు పి.పార్థసారథి జూనియర్ అసిస్టెంట్ నల్లగుళ్ళవెంకటేశ్వరరావు, గ్రంథాలయ పాలకులు వైవి ఫణికుమారు సహకరించారు. నాట్యాచార్యుల ఇలవేలుపైన బాలా త్రిపుర సుందరి దేవి సన్నిధిలో విద్యార్థులతో నాట్య ప్రదర్శన చేయించి 'గురుకులం'కు శ్రీకారం చుట్టారు.

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించటంలో సచివాలయ పరిధిలోని గృహసారథులతో ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగిందని గురువిందగుంట ఎంపీటీసీ వేమూరి మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు గ్రామంలోని ప్రజలు ఈ విషయమై స్పందించి అధికారుల దృష్టికి తమ సమస్యలు తీసుకొస్తే వాటిని తగిన సమయంలో పరిష్కరించడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుంగా కోటేశ్వరమ్మ, సచివాలయ కన్వీనర్ గంజి సామ్రాజ్యం, గృహ సారధులు ప్రత్తిపాటి సురేష్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి బ్రాహ్మణులు బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఇదేం కర్మ మన బ్రాహ్మణ కార్పొరేషన్‌కి అంటూ శిడింబి అగ్రహారంలో బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ జిల్లా ఆర్గనైజర్, పి.వి.ఫణికుమార్, బ్రాహ్మణ సంఘం నాయకుడు, రవి ప్లేకార్డులతో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమం కోసం గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన 13 సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారని వారు మండిపడ్డారు. బ్రాహ్మణ కార్పొరేషన్ లోని ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు ఎలా కడుతుందని వారు ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇదేం కర్మ మన బ్రాహ్మణ కార్పొరేషన్ కి అని రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ ఆవేదన చెందుతున్నారు వారు విన్నవించారు.

నగరంలో రోబోటిక్ ఎగ్జిబిషన్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: వేసవి ఆటవిడుపు కోసం నగరంలోని బందర్ రోడ్ లో వజ్రా గ్రౌండ్స్ నందు రోబోటిక్ సూపర్ హీరోస్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ దేవినేని అవినాష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసి ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. తదనంతరం ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన రోబోటిక్ సెట్టింగ్లను ఆయన పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూరోబోటిక్ సూపర్ హీరోస్ ఎగ్జిబిషన్ ను రోబోటిక్ సెట్టింగ్ లతో నగరంలోనే ప్రారంభించారని తెలియజేశారు. ఈ రోబోటిక్ ఎగ్జిబిషన్ వేసవి విడిదిగా ప్రేక్షకులను అలరిస్తుందని వెల్లడించారు. రోబోటిక్ సూపర్ హీరోస్ ఆకృతులు ఎగ్జిబిషన్ లో ప్రత్యేకంగా ఆకర్షిస్తాయని వీక్షకులకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయని వెల్లడించారు.తధానంతరం నిర్వాహకులు మాట్లాడుతూ కిరణ్, గోపి మాట్లాడుతూ రోబోటిక్ సెట్టింగ్ విజయవాడ వాసులను ఎంతగానో అలరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కలకత్తా జైపూర్ ఢిల్లీ మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ఎగ్జిబిషన్లో ప్రదర్శించారని పేర్కొన్నారు.పాఠశాలలు కళాశాలలకు సెలవుల సందర్భంగా ఈ రోబోటిక్ ఎగ్జిబిషన్ నగరవాసులను ఎంతగానో అలరిస్తాయని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ రిహన నాహీద్, నిర్వాహకులు గోపి, భాను అడపా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకా అంకమ్మ తల్లి సన్నిధిలో 'కైలే'

విశాలాంధ్ర-పమిడిముక్కల: హనుమంతపురంలోని శొంఠి రేణుకా అంకమ్మతల్లి సంబరాల్లో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి తనవంతు సహకారం అందిస్తానని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మరల మన జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు పి.చంద్రపాల్ బొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి కొట్టె వెంకట్రావ్ గుడ్ బై

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడు కొట్టే వెంకట్రావు పార్టీని వీడనున్నారని ప్రచారం ఊపొందుకుంది. మచిలీపట్నంలో ఎంత పేరు ప్రఖ్యాతలు ఉన్నా కొట్టే వెంకట్రావు గత కొంతకాలం నుండి తెలుగుదేశం పార్టీలో నిలకడగా ఉండలేకపోతున్నారని చర్చించుకోవడం జరుగుతున్న విషయం. ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీకి వినయ, విధేయతలతో ముందుకు సాగుతూ అనేకమంది కార్యకర్తలను పార్టీలో చురుకుగా పాల్గొనేలా ఎన్నో కార్యక్రమాలు చేసిన ఆయన పార్టీలో తన ప్రాబల్యం తగ్గిపోతుందని వారి అన్యోన్యల దగ్గర అనేక మారు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో ఆయన తెలుగుదేశం పార్టీని వీడనున్నట్లు తెలియ వచ్చింది. గతంలో 9వ వార్డు కౌన్సిలర్ గా వార్డు అభివృద్ధికి ఎనలేని కృషి చేసి ప్రజల మనల్ని పొందినారు .2020 కార్పొరేషన్ ఎన్నికల్లో 9వ డివిజన్ నుండి టీడీపీ మేయర్ అభ్యర్థినిగా ఆయన సతీమణి జయలక్ష్మి. పోటీ చేయడం జరిగింది.

వ్యాయామంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : నడక , వ్యాయామము క్రమం తప్పకుండా చేస్తే ఆరోగ్యం మన చేతిలోనే అని అంతర్జాతీయ వాకర్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్పీ రవీంద్ర అన్నారు.చుట్టు గుంట లో నూతనంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర వాకర్ క్లబ్ ను ప్రారంభించిన రవీంద్ర విఘ్నేశ్వర వాకర్ క్లబ్ కమిటీ సభ్యులును అభినందించారు.తొలుత బి ఆర్ టి ఎస్ వాకర్ క్లబ్ కార్యదర్శి కొండాయ గుంట రాము అతిథులను ఆహ్వానించి,ముఖ్య అతిథులు ను విఘ్నేశ్వర వాకర్ క్లబ్ అధ్యక్షులు అల్లం పల్లి రమణ, బాడి త అప్పారావు లు సత్కరించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ వాకర్ ఉద్యమ నాయకులు తోందేపు హనుమంతరావు,జిల్లా వాకర్ క్లబ్ గవర్నర్ డి వి యస్ రామ లింగ రాజు,కేబినెట్ కార్యదర్శి పి వి డి ప్రసాద్, కోశాధికారి సాయి బాబు, బీ ఆర్ టి ఎస్ వాకర్ క్లబ్ అధ్యక్షులు గుర్రం ఏడు కొండలు, కార్యదర్శి కొండాయ గుంట రాము,కోశాధికారి డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,ఈమని శ్రీధర్,తుల్లా,ఏసు పాదం,తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ బేబిరావు ఆదివారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి గుణదల సమీపంతో ఉన్న రైల్వే ట్రాక్‌పై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు 5.10 అడుగులు ఎత్తుతో తెలుపు రంగు కలిగి ఉన్నాడు.ఎడమ చేవు కింద పోగు ,కుడి చేతి మీద సాహితి అని పచ్చబొట్టు ఉంది. కుడి కాలువిరిగి సోయ్యింది. లైట్ గ్రే కలర్ టీషర్టు,బ్లాకలర్ లోయర్ ఉండి బాడీని కొంత దూరం లాక్కుని పోవటం వలన బట్టలు చిరిగిపోయ్యి ఉన్నాయి. మృతుడు చూడటానికి రాజస్థాన్‌కు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నామన్నారు.

నేడు పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని 19 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఈ నెల 24వ తేదీన పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు గ్రామసభలు నిర్వహించాలని ఈవోపిఆర్‌డి ఎం.నాగిరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో జరుగుతుందని తప్పక హజరవ్వాలని ఆయన కోరారు.

43వ డివిజన్‌లో పడకేసిన పారిశుద్ధ్యం

- నిత్యం మురుగు, వ్యర్థాలతో దర్శనమిస్తున్న సైడు కాలువలు
- దోమలు, దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

వీఎంసీ కళ్యాణ మండపం వెనుక అధ్వానంగా ఉన్న పారిశుధ్యం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భవానీ పురంలోని 43వ డివిజన్‌లో పారిశుధ్య నిర్వాహణ పడకేసింది. ఫలితంగా స్థానికులు దుర్వాసనతో, చీకటి పడితే దోమల దాడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్‌లో క్రమం తప్పకుండా డ్రెయిన్లు క్లీన్ చేయకపోవటం, సైడు కాలువల్లో మురుగు, వ్యర్థాలు తొలిగించకపోవటం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబందిత శానిటేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిదులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో డివిజన్‌లో మురుగు కాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయని డివిజన్ వాసులు చెబుతున్నారు. నిత్యం పర్యవేక్షించాల్సిన శానిటేషన్ సెక్రటరీలు మూడు, నాలుగు రోజులకు ఒకసారి వచ్చి పోతుంటారని, సమస్య మాత్రం పరిష్కారం కాదని ఆరోపిస్తున్నారు. ఏ ఉన్నతాధికారి అయినా డివిజన్‌లోకి వచ్చిసూస్తే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం అవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి డివిజన్‌లో డ్రెయిన్లు శుభ్రం చేయించాలని, రోడ్డు మార్జిన్లలో పేరుకుపోయిన చెత్త కుప్పలు, చెట్లు కొమ్మలు, వ్యర్థాలు తీసివేసి క్లీన్ చేయించాలని కోరుతున్నారు.

నిత్యం మురుగు, వ్యర్థాలతో సైడు కాలువలు

డివిజన్‌లో హెచ్‌బిటీ కాంప్లెక్సు ఎస్‌బిసీ బిల్డింగ్ రోడ్డు, ఆ పరిసర ప్రాంతాలు, వీఎంసీ క ళ్యాణ మండపం బ్యాక్‌సైడ్, భవానీపురం ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు, పెట్రోల్ బంక్ రోడ్డు, గొల్లపూడి మెయిన్ రోడ్డులో సైడు కాలువలు, ప్రధాన డ్రెయిన్లు సక్రమంగా శుభ్రం చేయటంలేదని, పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలతో డ్రెయిన్లు పూడి పోవటం వల్ల డ్రెయిన్లలో చెత్త, వ్యర్థాలతో పేరుకుపోయి మురుగు ముందుకు కదలక మురికి కూపాలుగా మారాయని ఈ ప్రాంతాల్లోని ప్రజలు చెబుతున్నారు. రోడ్డు పక్కన రోజులు తరబడి చెట్లు కొమ్మలు, చెత్త కుప్పలు, ప్రతి రోజూ డంప్ చేయాల్సిన చెత్తను డంప్ చేయకుండా తగులబెట్టి అక్కడే వదిలేసిన మసిని తదితర సమస్యల కారణంగా పారిశుధ్యం అస్థవ్యస్తంగా మారిందని స్థానికులు తెలిపారు.

దోమలు, దుర్వాసనతో నిత్య నరకం

డివిజన్‌లో అపరిశుభ్రత, మురుగు కాలువల్లో పేరుకుపోయిన మురుగు, వ్యర్థాల కారణంగా పారిశుధ్యం అద్వాన్నంగా మారి ఆయా ప్రాంతాల్లో దుర్వాసన, దోమల తీవ్రతతో నగరకం చూస్తున్నామని, చీకటి పడితే దోమలు చెండుకు తింటూ కండిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ఎండాకాలంలోనే డివిజన్‌లో పారిశుధ్య పరిస్థితి ఈ విదంగా ఉంటే రానున్న వర్షాకాలంలో పరిస్థితి ఏవిదంగా ఉంటుందోనని స్థానికులు ఇప్పటి నుంచే ఆందోళనకు గురవుతున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

డివిజన్‌లో శానిటేషన్ సమస్యలపై స్థానిక శానిటేషన్ ఇనస్పెక్టర్, శానిటేషన్ సెక్రటరీ, శానిటేషన్ మేస్త్రీలకు వివరించినా పట్టించుకోవటంలేదని డివిజన్ వాసులు చెబుతున్నారు. టెన్షన్‌గా అన్ని పన్నులు క్రమం తప్పకుండా కడుతున్నా ప్రజల సమస్యలు, ఫిర్యాదులపై ఎందుకు స్పందించటంలేదని వారు ప్రశ్నిస్తున్నారు. పై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే సమస్య ఇంత దారుణంగా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆఫీసుల్లో కూర్చును అంతా బాగుందిలే అనుకుంటే సమస్య ఎప్పటికీ పరిష్కారం కాదని, ఇప్పటికైనా అధికారుల్లో కదిలిక రావాలని డివిజన్ వాసులు అభిప్రాయ పడుతున్నారు. డివిజన్‌లో నెలకొన్న శానిటేషన్ సమస్యలపై స్థానిక శానిటేషన్ ఇనస్పెక్టర్‌ను విశాలాంధ్ర ప్రతినిది వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అదుబాటులో లేకపోవటం గమన్వర్హం.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : వేసవి కాలం దృష్టి లో పెట్టుకుని బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేయడం సంతోషకరమని డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక దుర్గా పురం శానిటరీ ఇనస్పెక్టర్ కార్యాలయం సమీపంలో ముఖ్య అతిథిగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో పాల్గొనడం సంతృప్తి కరం గా ఉన్నదని,డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ వారిని అభినందించారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమం కు సహకరించిన దాత ప్రవాసాంధ్రులు బోడి ఉదయ్ కిరణ్ పుట్టిన రోజు సందర్భంగా వారికి సొసైటీ తరుపున శుభాకాంక్షలు కార్యదర్శి కొండా యగుంట రాము ధన్యవాదములు తెలిపారు,మజ్జిగ పంపిణీ కార్యక్రమం కు సహకరించిన కోశాధికారి గుర్రం ఏడు కొండలు, యర్రంశెట్టి శ్రీనివాస్, విశ్వేశ్వరయ్య, పి.రాజారావు, నాగేశ్వర రావు, అంకమ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడ..ఆత్మనిర్భర్ భారత్

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తున్న ఆత్మ నిర్భర్ భారత్ ఎక్కడ ఉందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రశ్నించారు. మోదీ, జగన్ పాలనలకు వ్యతిరేకంగా సీపీఐ, సీపీఎం నగర సమితిల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార భేరిలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. కృష్ణలంక ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమంలో శంకర్ మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆత్మవిశ్వాసంతో జీవించే పరిస్థితులు కనిపించటం లేదన్నారు. ఆత్మ నిర్భర భారత్ అంటే దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెట్టటమా అని ఎద్దేవ చేశారు. దేశంలోని అడవులు, భూములు, విద్యుత్ ప్రాజెక్టులు, గనులు, ఓడరేవులు కార్పొరేట్‌లకు అక్రమంగా కట్టబెడుతుందని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచటంతో నిత్యావసరాల ధరలు కొండెక్కాయని దీంతో సామాన్యులు బ్రతకలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు విద్య, వైద్యం అందనంత ఖరీదైన వ్యాపారంగా మారిందన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ధరలు, నిరుద్యోగ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఆత్మ నిర్భర్ భారత్ అని ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఏపీకి ప్రత్యేక హెూదా, రాజధాని నిర్మాణానికి నిధులు, రాయలసీయ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోన్ వంటి విభజనహామీలను అమలు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దాపోహమంటుందని విమర్శించారు. సీపీఎం నాయకులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఎల్ఐసీ, ఓడరేవులు, రైల్వే, విమానాశ్రయాలను ప్రైవేటీకరిస్తూ దేశానికి ద్రోహం చేస్తుందని ఆరోపించారు. నిజమైన దేశ భక్తులు కమ్యూనిస్టులే అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బీజేపీని ఒక్కమాట అనకుండా వైసీపీకి ఏమాత్రం తీసిపోకుండా ప్రధాన ప్రతిపక్షం టీడీపీ వ్యవహరిస్తుందన్నారు. ఇక జనసేన ఏకంగా బీజేపీ పంచన చేరిందన్నారు. మోదీ, జగన్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రశ్నిస్తుందని కమ్యూనిస్టులే మాత్రమే అన్నారు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవటం కోసం కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటానికి ప్రజలు సంఘీభావం ప్రకటించాలని కోరారు. ఈ ప్రచార భేరి భ్రమరాంబ పురం, కృష్ణలంక, సత్యంగారి హెూటల్ సెంటర్, వారధి, బెల్లపు శోభనాద్రి గ్రంథాలయం, కస్తూరిబాయిపేట, పుష్పా హెూటల్ సెంటర్, విజయటాకీస్ సెంటర్ వరకు కొనసాగింది. ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి ఆర్.పిచ్చయ్య అభ్యుదయ గీతాలు ఆలపించారు. రెడ్ సర్కిల్ వద్ద ఉన్న బెల్లపు శోభనాద్రీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్, బాబూ జగ్గజీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, బుట్టి రాయప్ప, తాడి పైడియ్య,మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణరావు, సంగుల పేరయ్య, అప్పురబోతు రాము, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, దోనేపూడి సూరిబాబు, ఈమని దాము, ఇజ్జాడ లక్ష్మి, కేఆర్. ఆంజనేయులు, గూడెల జనార్థన్, దుగ్గిరాల సీతారావమ్మ, ఓర్సు భారతి, నాయకులు చింతాడ పార్వతి, తమ్మిన దుర్గ, దుర్గాసి రమణమ్మ, ఎం.సాయికుమార్, అయ్యప్ప, స్థానిక సీపీఐ నాయకులు ఎం,శ్రీమన్నారాయణ, జి.అజయ్, డి.బాపిరాజు, కాట్రగడ్డ వారు, శర్మ, వెంకట్రావ్, పడాల కనకారావు, కొండపల్లి, పగిడికత్తుల రాము, మొగడా కరుణాకర్, బి.శాంత, బి.శాంతిలక్ష్మి, సీపీఎం నాయకులు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను నట్టేట ముంచిన బీజేపీని సాగనంపాలి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : పేద ప్రజలను, కార్మికులను ,రైతులను , ఉద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిన బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా నాయకులు మల్నీడి యలమందరావు పిలుపునిచ్చారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ,సీపీఎంల ఆధ్వర్యంలో ఆదివారం కొటికలపూడి గ్రామంలో ప్రచారభేరి జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా అంబానీ, ఆదాని జేబులు నింపే ప్రభుత్వంగా మోదీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులను ఇతర ప్రతిపక్ష పార్టీలపై కేసులు నమోదు చేసి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల వారి హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. సిపిఎం జిల్లా నాయకులు ఆలేటి విట్టల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి జాతి సంపదని కొల్లగొట్టేందుకు బిజెపి చేస్తున్న విధానాలకు నిరసనగా వామపక్షాలు అనేక రూపాల్లో వ్యతిరేకిస్తూ వస్తున్నాయని చెప్పారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌ల ఆస్తులను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రచార భేరిలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కలిగించారు.కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు,పార్టీ నాయకులు జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మల్నీడు బాబురావు, వెంకటేశ్వరరావు, రాధా అంజన, ఇబ్రహీంపట్నం సీపీఎం మండల కార్యదర్శి ఎం మహేష్, నాయకులు కొండల రావు , బాబ్జి , పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అకృత్యాలను ఎండగట్టేందుకు ఉద్యమించాలి

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : అప్రజాస్వామికంగా రాజ్యాంగ వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న బీజేపీని ఎండగట్టేందుకు సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో సాగుతున్న ప్రచార భేరి ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ సారి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా నాయకులు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం శాయన్నపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన ప్రచారభేరి కార్యక్రమానికి నాయకత్వం వహించి ఆయా సెంటర్‌లలో జరిగిన సభలలో బీజేపీ అనుసరిస్తున్న దుష్టపారిపాలా విధానాలను ఆమె ఎండగట్టారు. గ్రామ పరిధిలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టి వామపక్షాల ఐక్యత వర్ధిల్లాలి, బీజేపీ డౌన్ డౌన్ రాక్షసపాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి తదిదతర నినాదాలతో పాదయాత్ర ద్వారా ప్రచారభేరి నిర్వహించారు. సీపీఐ రెడ్డిగూడెం మండల కార్యదర్శి అడపా సుబ్బారావు, గ్రామశాఖ కార్యదర్శి పిన్నబోయిన చిననరసింహం, సీపీఐ, ప్రజా సంఘాల స్థానిక నాయకులు, కానసాని సుబ్బారావు, గోలికొండ నాగేశ్వరరావు, అడపా సూరిబాబు, దొంతబోయిన శ్రీనివాసరావు, కాళంగి సోములు, గోళ్ళ గో గోపాలం, దొంతిబోయిన వెంకయ్య, కానసాని తిరుపతయ్య, వీర్ల శ్రీను, చిన్న సుబ్బారావు తదితరులు నాయకత్వం వహించారు.

కార్పొరేట్లకు వరం, సామాన్యులపై భారం

విశాలాంధ్ర-తిరువూరు: కేంద్రంలో నరేంద్ర మోదీ పాలన కార్పొరేటర్లకు వరం, సామాన్యులపై భారం పడిందని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా అన్నారు. ప్రచారభేరీలో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా, సీపీఎం ఎన్టీఆర్ జిల్లా సెక్రటేరియట్ నెంబర్ ఎం నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ ప్రజలను విద్యుత్ వినియోగానికి దూరం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందని, కార్పొరేటర్ల లాభం కోసమే మోదీ పరిపాలన పని చేస్తుందన్నారు. గత బడ్జెట్లో పేదలకు సంబంధించిన ఉపాధి హామీ చట్టానికి సంబంధించిన నిధులలో 25 శాతం కోత విధించిందని మోదీ సర్కార్ కష్టజీవుల పొట్ట కొట్టిందని, ఇదే సమయంలో ధనవంతులకు లక్షల కోట్లు రాయితీల రూపంలో కట్టబెడుతుందని అన్నారు. ఆదాని రోజుకు పదివేల కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే, పేదలు నెల అంతా కష్టపడిన పదివేల రూపాయలు రావడం లేదని, మోదీ దుర్మార్గపు పాలనకు ఇది నిదర్శనమని అన్నారు. మోదీ దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కొత్తపల్లి సుందరరావు, సహాయ కార్యదర్శి మాలపాటి ఉదయ్, సీపీఐ (ఎం)నాయకులు సీనియర్ నాయకులు మర్సకట్ల ప్రభాకర్, బి వెంకటేశ్వర్లు, పంతంగి శ్రీను, సాంబార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించి దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-ఎ. కొండూరు : కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చి సుమారు తొమ్మిది సంవత్సరాలు అయిందని, ఎన్నికల్లో అనేకమైన వాగ్దానాలు ఇచ్చి ఓట్లు దండుకొని ఇచ్చిన వాగ్దానాలు మరిచి పేదలపై అనేక రకాలైన పన్నుల భారాలు మోతున్నారని, సీపీఐ, సీపీఎం మండలపార్టీ కార్యదర్శులు మేకల డేవిడ్, జెట్టి వెంకటేశ్వరరావు నరేంద్రమోదీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలను దుయ్య బట్టారు. ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని మత్రియ తండా పంచాయతీ పరిధిలో ఉన్న చైతన్యనగర్ తండా, బి సి కాలనీ, ఎ కొండూరు అడ్డరోడ్, మత్రియా తండాలలో కార్యక్రమం నిర్వహించారు. ఉత్సాహంతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచినారని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకుండా పథకాన్ని నిర్వీర్యం చేయటానికి అరకొర నిధులు కేటాయించినారని గతంలో ఒక్కపూట పనిమాత్రమే చేసేవారని ఇప్పుడు రెండు పూటలు మాస్టర్ ఉంటేనే కూలి, లేకుంటే కూలిలేదని ఆంక్షలు పెట్టిందని వాపోయారు. అసలే ఎండలు మండిపోతున్నాయని కూలీల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని ఒక్కో కుటుంబానికి 200 రోజులు పనిదినాలు కల్పించి రోజు కూలి పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకొని రూ.600 ఇవ్వాలని డేవిడ్, వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రచార భేరి కార్యక్రమాన్ని రైతుసంఘం సీనియర్ నాయకులు ఆళ్ళ అమ్మిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పానెం ఆనందరావు, ఎం కృష్ణ ప్రసాద్, ఎస్ కె.కరీముల్లా, దారావత్ చిన్న, బి.రాము, బి.సోనికి, డి రంగమ్మ, బి. జమలమ్మ, బి.చిట్టిమ్మ, బి.ఝుంకా, డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

నేటి ప్రచార భేరి

విశాలాంధ్ర-విజయవాడ : దేశ్ కి బచావో! మోదీకి హఠావో!! నినాదంతో బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచార భేరి సోమవారం ఉదయం 8:00 గంటలకు పాత రాజరాజేశ్వరిపేట ర్యాంపు వద్ద 56, 57వ డివిజన్ల ఆధ్వర్యంలో జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5:00 గంటలకు కుమ్మరిపాలెం సెంటర్ 38, 39వ డివిజన్ల ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

లోన్ యాప్‌లపై స్పందించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు

కలెక్టర్ ఢిల్లీరావుకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

విశాలాంధ్ర-విజయవాడ : లోన్ యాప్‌లపై స్పందించిన కలెక్టర్ ఢిల్లీరావుకు ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయికుమార్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావులు కృతజ్ఞతలు ఆదివారం తెలిపారు. విద్యార్థులు, యువకులు లోన్ యాప్‌ల వేధింపులు భరించలేక ఆత్మహత్యలకు పాలయితున్నారని ఇటీవల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేసి యాప్‌లను నిషేధించాలని కోరినట్లు చెప్పారు. ఈ అంశంపై స్పందించి నగరంలో వివిధ ప్రాంతాల్లో అవగాహన కల్పించడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్‌కి అఖిల భారత విద్యార్థి యువజన సమాఖ్య తరపున అభినందనలు తెలిపారు.

ముగిసిన నాటకోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తపస్వి కల్చరల్ ఆర్ట్స్,ఎస్ వి ఆర్ కళా కేంద్రం, కొడాలి బ్రదర్స్ సంయుక్త నిర్వహణలో మూడు రోజులపాటు హనుమం తరాయ గ్రంథాలయం హాలులో జరిగిన ఎన్ టి ఆర్ శతజయంతి నాటకోత్సవాలు ఆదివారం ముగిశాయి. తపస్వి రజతోత్సవ వేడుకలు, ఉభయ తెలుగు రాష్ట్రాల సప్తమ ఆహ్వాన నాట కోత్సవాలు తెలుగు జాతి వైభవాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో చాటిన ఎన్‌టీఆర్‌కు నీరాజనాలర్పిస్తూ ఉత్సవాలు జరిగాయి. తపస్వి అధ్యక్ష, కార్యదర్శిలు డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్త,సూర్యదేవర జగన్నాథరావులు పర్యవేక్షించగా బొర్రా నరేన్, బాయన శ్రీనివాసరావు, పరుచూరి సుందరరావు తదితరులు నిర్వహించారు. కొడాలి నాగేశ్వర రావు, కోగంటి సత్యనారాయణ, డోగిపర్తి శంకరరావు,ఎస్ నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ ప్రజలందరి ఆదరణతోనే కళలు విరాజిల్లుతాయని ప్రసంగించారు.

కాకతీయ విద్యార్థుల జయకేతనం

విశాలాంధ్ర- నందిగామ రూరల్ : హైదరాబాద్ ఐఐటి ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన పరీక్షలలో స్టేట్ ర్యాంకులు సాధించిన కాకతీయ అపోలో విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచారని అధ్యాపక బృందానికి విద్యార్థి బృందానికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన అభినందనలు తెలిపారు. ఆదివారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరం గుంటూరులో నిర్వహించిన తొమ్మిదవ అభ్యాస ఉత్సవ్ ఇంటర్ స్టేట్ యాన్యువల్ అవార్డు ఫంక్షన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నందిగామ కాకతీయ అపోలో విద్యాసంస్థల నుంచి 16 మంది విద్యార్థిని,విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరానికి ఈ అభ్యాస్ వారు నిర్వహించిన వివిధ ఆర్ ఎం ఎం, ఆర్ ఆర్-ఎస్ ఎం, ఏ-మ్యాట్, టీ-ఈ ట్, బి-మ్యాట్, కే-సాట్ లెవెల్-1,2 పరీక్షలలో స్టేట్ ఫస్ట్,సెకండ్,థర్డ్ ర్యాంకులను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు ఐదవ తరగతి నుంచి ఒకరు,ఆరవ తరగతి నుంచి ఐదుగురు,ఏడవ తరగతి నుంచి నలుగురు,ఎనిమిదవ తరగతి నుంచి ఇద్దరు, 9వ తరగతి నుంచి నలుగురు,మొత్తం 16 మంది విద్యార్థినీ, విద్యార్థులు టాపర్స్‌గా నిలవగా వారిని ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఎక్స్ ఎమ్మెల్సీ, డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మరియు ఇతర గుంటూరు పుర ప్రముఖులు సత్కరించటం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు.

తిరుపతమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-పెనుగంచి ప్రోలు : తిరుపతమ్మ అమ్మ వారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుండే అమ్మవారి ఆలయానికి భక్తులు చేరుకొని మున్నేటిలో తలస్నానాలు చేసి, పాలపోంగల్లు పొంగించుకొని అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు రావడంతో భారీగా రావడంతో ఆలయం పోటెతింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆలయ చైర్మన్ ఇంజం కేశవరావు, ఈఓ లీలాకుమార్ పర్యవేక్షించారు. గ్రామంలోకి వేలాది వాహనాలు రావడంతో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా స్థానిక ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వ హించారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : రంజాన్ పండుగ సందర్భంగా వేలాది మంది ముస్లింలకు రంజాన్ తోఫాను ఐజా గ్రూప్ చైర్మన్, జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ పంపిణీ చేశారు. మూడు రోజులపాటు ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫాను ఐజా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 3000 మందికి రంజాన్ తోఫాను పంపిణీ చేసినట్లు చెప్పారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు ఎంతో నియమనిష్టలతో అల్లాహ్ ను ప్రార్థించడం జరుగుతుందన్నారు. రంజాన్ మాసంలో దానధర్మాలు చేయడం ప్రతి ముస్లిం కర్తవ్యం అని ఆయన అన్నారు. ఇతరులకు సహాయం చేయడం, పేద ముస్లింలను ఆదుకోవడం ఈ మాసం ప్రత్యేకతగా ఆయన చెప్పారు. అల్లా కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు గయాజుద్దీన్ చెప్పారు. రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాల్లో జనసేన నాయకులు అబ్దుల్ మున్నా, వీరారెడ్డి, షేక్ ఇస్మాయిల్ ,ఐజా గ్రూప్ సభ్యులు సయ్యద్ అలీ, మహబూబ్, జాఫర్, జబ్బర్, రేష్మ, తేజ ,మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.రంజాన్ తోఫా కార్యక్రమంను ఎంతో చక్కగా నిర్వహించిన ఐజా కు పలువురు ముస్లిం మైనార్టీలు అభినందనలు తెలియజేశారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

విశాలాంధ్ర-తాడికొండ: వివిధ కేసులలో పట్టుబడిన 124 మద్యం బాటిల్స్‌ను తాడికొండ పోలీసులు బడేపురం కొండ వద్ద ఆదివారం ప్రొక్లైన్తో ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తుళ్లూరు డిఎస్పి పోతురాజు ఆదేశాల మేరకు మద్యం బాటిల్స్‌ను ధ్వంసం చేయటం జరిగింది. కార్యక్రమంలో సీఐ జి శ్రీనివాసరావు, ఎస్సై నాగార్జున, స్టేషన్ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

వేసవి ఈతశిక్షణ - ప్రాణరక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : వేసవి సెలవులలో పిల్లలకు జరిగిన అవార ఈత శిక్షణ శిబిరం మొదటి దశలో దిగ్విజయంగా శిక్షణ పూర్తి చేసిన చిన్నారులు ఆదివారం నదీప్రాంగణం జల సరసల్లాపాలతో, ఆటపాటలతో గడిపారు. సుశిక్షితులైన చిన్నారి ఈతగాళ్ళను అవార ప్రాణ రక్షకులు (లైఫ్ గార్డులు) రాధిక, శ్రీనివాసరెడ్డి, చంద్రిక అభినందించి సెలవులకు ఇళ్లకు వెళ్తున్నవారికి వీడ్కోలు పలికారు. అలాగే రెండవ దఫా శిక్షణకు నమోదు చేసుకున్న పిల్లలకూ, తల్లితండ్రుల బృందంకు స్వాగతం చెపుతూ, అతిథిగా వచ్చిన రిషీ వాలీ పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, శ్రీదేవి ఇలా ప్రకృతిలో బహిరంగ సామూహిక కార్యక్రమాల వల్ల ఈతే కాక పిల్లలలో ఒకరికొకరు సాయం, సహకారం, సమన్వయం ఒక ప్రయోజనకర కళలా అబ్బుతుందన్నారు. వారి పిల్లలను శిబిరంలో జేర్చారు. ప్రతి ఆదివారం నిరాటంకంగా జరిగే ఈ "ప్రకృతిలో పిల్లల ఈత" కార్యక్రమంలో పాల్గొన్న ఆసక్తిగల తల్లితండ్రులు 9494126812లో సంప్రదించవచ్చునని నిర్వాహకులు సూచించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయవాడ : ఎంజే నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందంతో విశ్వహిందూ పరిషత్, శ్రీ సత్యనాఆరాయణ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సత్యనారాయణపురంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ గోషామాహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ప్రముఖ పారిశ్రామికవేత్త తొండెపు హనుమంతరావు, త్రినాథ్‌రాజు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. హాస్పటల్ గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంత్ శర్మ ప్రజలకు ఎముకల అరుగుదల, కీళ్ల గురించి అవగహన కలిగించారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, వివిధ క్షేత్రాల ప్రముఖులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని సోమవారం ప్రారంభించనున్నట్లు ఎంపిడిఓ ఎస్.వెంకటరమణ తెలిపారు. విస్సన్నపేట పంచాయతీలో మొత్తం నాలుగు సచివాలయ భవన నిర్మాణాలు చేపట్టగా, వీటిలో మూడవ నెంబరు సచివాలయ భవనం ప్రారంభానికి సిద్ధమైందన్నారు. రూ.80లక్షల వ్యయంతో నిర్మితమైన ఈ భవనాన్ని సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎమ్మెల్యే కె.రక్షణనిధి ప్రారంభించనున్నట్లు ఆమె వివరించారు.

జగ్గయ్యపేటలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గాయత్రి కళ్యాణమండపంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కలవకొలను వీరాంజనేయ శర్మ (వామన) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈ వైద్య శిబిరాల్లో ప్రముఖ వైద్యులు డాక్టర్ కొడాలి శ్రీలక్ష్మి, డాక్టర్ ఈశ్వర ప్రగడ భారతి, డాక్టర్ భారవి డాక్టర్ పి సుబ్బారావులు వైద్య శిబిరంలో పాల్గొని గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు బిపి షుగర్ మరియు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ కొడాలి శ్రీలక్ష్మి ప్రారంభించారు. అధ్యక్షులు వీరాంజనేయ శర్మ మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వహణకు డాక్టర్ శ్రీ లక్ష్మి అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని ఎందరో ప్రముఖులు ఈ వైద్య శిబిరం నిర్వహణకు తమ సహకారాన్ని అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మణ సంఘ నేత ప్రముఖ న్యాయవాది ఈశ్వర ప్రగడ వెంకట జగన్నాథ రావు అలానే ప్రముఖ న్యాయవాదులు ఎలమంచిలి వెంకట రాజేంద్రప్రసాద్, మధు ప్రముఖులు కొడాలి అపర్ణ జి నాగమణి తదితరులు బ్రాహ్మణ సంఘ ప్రముఖులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ సంఘ ప్రధాన కార్యదర్శి కిషోర్ కొమరగిరి వెంకట రవీంద్ర భరద్వాజ్ తదితర బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.